సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 29 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 10.05.2025



2 లో

## హైదరాబాద్ వేదికగా అందాల పోటీలు

### నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం

- తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో తెలంగాణ గీతాలాపన
- నగరానికి చేరుకున్న సుందరీమణులు
- మిస్ వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

## శానిటేషన్ నిర్వహణ పక్కాగా ఉండాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ, మన చౌరాస్తా :** పట్టణాన్ని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ అంశాల మీద సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందన్నారు. శానిటేషన్ నిర్వహణ లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండద్దని, పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబందించిన పూర్తి అయిన వెరిఫికేషన్ వివరాలను త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ లేని షాప్ లు ఒక్కటి కూడా ఉండకూడదని, ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టిన వారికి ప్రొసీడింగ్ లు జారీ చేయాలన్నారు. మున్సిపల్



పరిధిలో గల 154 మంది పారిశుధ్ద్య కార్మికులకు రెండు జతల యూనిఫామ్ లను, టవళ్లను అదనపు కలెక్టర్ అందించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్వోలు, ఆర్ఐ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.




3 లో

## ‘పత్రిక స్వేచ్ఛను హరిస్తే ఊరుకోం..’

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News



# హైదరాబాద్ వేదికగా అందాల పోటీలు

- నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో తెలంగాణ గీతాలాపన
- నగరానికి చేరుకున్న సుందరీమణులు
- మిస్ వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం


హైదరాబాద్, మన చౌరాస్తా : మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్ 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండిరటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ 2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటులో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడిరచిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు జరిగే ఈ పేరిణి నాట్యంలో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా



ఉదహరించడం జరిగింది. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టుగొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటుంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.

## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడిరచారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.



## శంషాబాద్ విమనాశ్రయానికి బాంబు బెరింపులు

### తనిఖీలు చేసి..భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, మన చౌరాస్తా :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్ పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీనగర్, అమృత్‌సర్, జోధ్‌పుర్, చండీగఢ్, రాజ్‌కోట్ వెళ్లే విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** భారత్‌పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011 23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 9871999044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 9971387500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 9643723157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 9949351270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

Local News




# పత్రిక స్వేచ్ఛను హరిస్తే ఊరుకోం

- **టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి**

**జనగామ, మన చౌరాస్తా :** పత్రిక స్వేచ్ఛను హరిస్తే ఊరుకునేది లేదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి అన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా ఏపీ పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో జనగామలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించేలా ధనుంజయ రెడ్డి నివాసానికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసిన ఏపీ పోలీసుల తీరును ప్రతి ఒక్క జర్నలిస్టు తీవ్రంగా ఖండించాలన్నారు. ఏపీ ప్రభుత్వం తన తీరును మార్చుకోకపోతే తెలుగు రాష్ట్రల వ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు వాస్తవాలను వెలికి తీసి పత్రికలలో రాస్తే కక్షగట్టి అక్రమ కేసులు పెట్టి వేధించటం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సూరిగల బిక్షపతి, శ్రీభాష్యం శేషాద్రి, హింగే మాధవరావు, భాస్కర్, బండి శ్రీనివాస్ రెడ్డి, ఉల్లెంగల మణి, గోవర్ధనం వేణుగోపాల్, కెమెడీ ఉపేందర్, బిట్ల మధు, చౌదరిపల్లి ఉపేందర్, యూసఫ్, పన్నీరు భానుచందర్, కిరణ్, శశిధర్, ఆశిష్ ఉపేందర్, మణికుమార్, బజాజ్ క్రాంతి, హరీష్, వినయ్, కన్నారపు శివశంకర్, సాగర్, ఓంకార్, కరుణాకర్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతంకు పూజలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ అదేశాలతో ఇండియా, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇండియా విజయం సాధించాలని జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయం వంతం కావాలని, అలాగే సైనికులంతా ఆరోగ్యంగా ఉండాలని వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృత, సుగంధ ద్రవ్యామాలతో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అర్చకులు , సిబ్బందితో కలిసి ప్రత్యేక అర్చనలు ,అభిషేకాలు పూజలు చేశారు. వారు మాట్లాడుతూ యావత్ భారతావని ప్రజలందరూ యుద్ధానికి సంఘీ భావంగా త్రివిధ దళాలలా సైనికులంత ఆరోగ్యంగా ఉండి భారతవని సుభిక్షంగా ఉండాలని అన్నారు. దేశంలో ప్రజలంతా ఐక్యమత్యంతో సాంగీభావము తెలుపాలన్నారు. కార్యక్రమంలో ఆలయ



సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, కొత్త గజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# రాజిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లా

**ఉప్పల్, మన చౌరాస్తా :** ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మరణించిన విషయం తెలిసింది. శుక్రవారం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి హైదరాబాద్ లోని వారి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

### జవాన్ మురళి త్యాగం మరువలేనిది..

జమ్మూ కాశ్మీర్‌లో భారత్, పాక్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు జవాన్ మురళి నాయక్ వీరమరణం చెందారు. 25 ఏళ్ల వయసులోనే మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ త్యాగం ఎప్పటికీ మరువలేనిది అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.





# వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండల కేంద్రంలోని పాటిమీది హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. గుడివాడ చౌరస్తా పంచగుళ్ళ నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర కొనసాగింది. హనుమాన్ భక్తుల భజనలతో నృత్యాలతో పట్టణంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. అనంతరం పంచామృతాభిషేకము, సింధూర లేపనంతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. వెయ్యి మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి, ఆకుల నాగరాజు, కోల నారాయణ, దాసరి మధు, చిలువేరు మల్లయ్య, లాకావత్ నరహరి, వీరమనేని వెంకటేశ్వర్ రావు, మాదంశెట్టి భాస్కర్, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.




# డీఈవోను కలిసిన ఉపాధ్యాయులు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా విద్యాశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భోజన్నను రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరీ అందజేసి శాలువాతో సన్మానించారు. అలాగే అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్‌కు కూడా సంఘం డైరీ అందించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు పానుగంటి రామమూర్తి ప్రసంగిస్తూ జిల్లా విద్యాశాఖ చేపట్టే ప్రతి భాషాభివృద్ధి, విద్యార్థుల అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూట్ల శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు గోపి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షణ చట్టాలు అమలు చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** భారతీయ సంస్కృతిలో గోవు సకల దేవతా స్వరూపం, నిత్యం పూజింపబడే ప్రత్యక్ష దైవం, వ్యవసాయానికి గోవంశమే ఆధారం, ఇటువంటి గోవంశాన్ని విచ్చలవిడిగా వధించడం, అక్రమ రవాణా చేయడాన్ని ఆపడానికి పోలీస్ యంత్రాంగం కృషిచేయాలని విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ కోరారు. ఈ మేరకు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పండరి చేతన్ నితిన్ కి వినతిపత్రాన్ని సమర్పించారు. విశ్వహిందూ పరిషత్ విభాగమైన గోవంశ రక్షణ సంవర్ధన సమితి, తెలంగాణ తరుపున గోవంశ హత్యా నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దల్, గోరక్షా విభాగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.